epaper.tcnewsdaily.com
www.tcnewsdaily.com

# తెలంగాణ చౌరస్తా

Voice Of Democracy

సంపుటి: 01 సంచిక:297

24 క్యారెట్లు 1,54,950.00 | కిలో వెండి 3,00,000.00 | tcnewsdaily | 20.05.2026 బుధవారం, హైదరాబాద్



## జలమండలి జీఎం కుమార్ ఇళ్లపై ఏసీబీ దాడులు

- కుప్పలుగా నోట్ల కట్టలు 100 కోట్ల ఆస్తులు గుర్తింపు
- ఖచ్చితంగా లెక్కించేందుకు అధికారులు ప్రత్యేకంగా క్యాష్ కౌంటింగ్ మెషీన్లు
- రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8 విభిన్న ప్రాంతాలలో ఏకకాలంలో సోదాలు
- అవినీతి అధికారులపై ఏసీబీ ఫోకస్

2

తెలంగాణలో అవినీతి అధికారులపై ఏసీబీ ఫోకస్ చేసింది. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ అధికారి లక్ష్యంగా యాంటీ కరప్షన్ బ్యూరో (ACB) అధికారులు దాడులు చేపట్టారు. రెడ్ హిల్స్ జలమండలి జనరల్ మేనేజర్ అనంత లక్ష్మి కుమార్ లక్ష్యంగా ఏసీబీ అధికారులు మంగళవారం ఉదయం ఆకస్మిక దాడులు చేపట్టారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8 విభిన్న ప్రాంతాలలో ఏకకాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. మల్లాపూర్‌లోని జీఎం కుమార్ స్వగృహంలో ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీ ఖాన్ స్వయంగా రంగంలోకి దిగి ఈ తనిఖీలను పర్యవేక్షిస్తున్నారు.

-తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో



## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు

# భూసేకరణ చేయండి

### ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం భేటీ

- సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షా సమావేశం
- పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడానికి ప్రభుత్వం సిద్ధం
- రంగారెడ్డి ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం
- కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ కాంగ్రెస్ హయాంలోనే
- పాలమూరుపై బీఆర్ఎస్‌ది సవతి తల్లి ప్రేమ... మంత్రి జూపల్లి కృష్ణారావు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఆ జిల్లా సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ప్రజా ప్రతినిధులకు రేవంత్‌రెడ్డి కీలక సూచనలు చేశారు.

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**
పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి పూర్తి చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలన్నారు. నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామని సీఎం భరోసా ఇచ్చారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు

..మిగతా 2 లో




## నిరుద్యోగులకు రేవంత్ సర్కారు గుడ్ న్యూస్

2

- ప్రత్యక్ష నియామకాల కోసం గరిష్టంగా మరో పదిఏళ్ళు పెంపు
- 34 ఏళ్లుగా ఉన్న గరిష్ట వయోపరిమితి ఇప్పుడు 44 ఏళ్లకు చేరుకుంది
- ఈ మేరకు జీవో నెంబర్ 86 నుంచి విడుదల

## బండి భగీరథ్ పోక్సో కేసులో మరో సిట్ ఏర్పాటు

- నేడు కస్టడీకి కోరుతూ కోర్టులో పోలీసులు పిటిషన్
- బండి భగీరథ్ పోక్సో వ్యవహారంలో మరో సిట్ ఏర్పాటు
- బెయిల్ మంజూరు చేస్తే, ఆ హైకోర్టు జడ్జి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పదవి అంటూ ప్రచారం
- ఇతర నిందితుల పాత్రను పూర్తిగా బయటపెట్టేందుకు 'సిట్'
- భగీరథ్ స్నేహితుల్ని విచారించిన పోలీసులు
- ఘటన జరిగిన రోజు అసలేం జరిగింది
- ఎంత మంది ఉన్నారు, ఎందుకు కలిశారనే విషయాలపై ఆరా
- నిందితుడికి చట్టపరంగా ఇబ్బందులు మరింత



2






## మళ్లీ పెట్రోల్, డీజిల్ బాదుడు

- లీటరుకు 90పైసలు పెంపు
- ఐదు రోజుల సమయంలో రెండోసారి పెంపు
- బీజేపీ ప్రభుత్వం సామాన్యులను దోచుకుంటుంది
- బీజేపీలో దూరదృష్టి లోపించింది..నాయకత్వ లోపం ఉంది
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

2

## ప్రధాని మోదీ ఆర్థిక విధానాలు విఫలం

- భారత్‌లో తీవ్రమైన ఆర్థిక తుపాను
- ఆ నష్టానంత సామాన్యుడే ఎదుర్కోవాల్సి వస్తుంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- శ్రామిక వర్గాన్ని నష్టపరిచి, బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక వ్యవస్థను రూపొందించారని విమర్శ
- కేంద్ర ప్రభుత్వాన్ని మార్గదర్శకపోతే దేశం మనుగడ అసాధ్యం
- రాజకీయ వాస్తవాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి



2

## ప్రియుడి కోసం కన్నకుమార్తెను చంపేసిన తల్లి

- ప్రియుడితో వివాహానికి అడ్డుగా ఉందని హత్య
- బిడ్డను హత్య చేసి కనిపించడం లేదంటూ తల్లి నాటకం
- పోలీసుల విచారణలో బయటపడిన అసలు నిజం
- ఆ తల్లి వివాహానికి ముందే ఆమె గర్భవతి
- భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి విడిపోయారు
- అప్పటి నుంచి తల్లిదండ్రుల వద్దే ఉంటున్నా రేఖ
- ఆ క్రమంలో సాయితో రేఖకు వివాహేతర సంబంధం
- పెళ్లి చేసుకోవాలంటూ రేఖ ,సాయిపై వత్తిడి
- అప్పటికే రేఖకు ఆరేళ్ల తన్విక బిడ్డ

2





## 23న యాదాద్రిలో క్యాబినెట్ భేటీ

- రేపు జరుగాల్సిన సమావేశం వాయిదా
- ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే చాన్స్
- జూన్ 2వ తేదీ నుంచి అమలు చేయాలని నిర్ణయం

2



# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు భూసేకరణ చేయండి

▶▶ మొదటిపేజీ తరువాయి

కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, రాకేశ్ రెడ్డి, వంశీ కృష్ణ, వీర్లపల్లి శంకర్, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు హాజరయ్యారు.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తి చేశామని బీఆర్ఎస్ నేతలు మాట్లాడారని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. రెండేళ్లలో పాలమూరురంగారెడ్డి పూర్తి చేస్తానని ఆనాడు కేసీఆర్ చెప్పి రూ.లక్ష కోట్ల ప్రాజెక్టుపై రూ.25 కోట్లే ఖర్చు పెట్టారని తెలిపారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ కాంగ్రెస్ హయాంలో వచ్చినవేనని గుర్తు చేశారు. కాళేశ్వరం పూర్తి చేసినట్లు పాలమూరు ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని అని ప్రశ్నించారు. పాలమూరురంగారెడ్డికి కావాల్సిన 90 టీఎంసీలు బీఆర్ఎస్ తేలేకపోయిందని, తాము తెచ్చి తీరుతామని అన్నారు. పాలమూరుపై బీఆర్ఎస్‌ది సవతి తల్లి ప్రేమ అని అన్నారు. సమీక్ష అనంతరం ఈ మేరకు మాట్లాడారు.

పాలమూరు రంగారెడ్డి పూర్తి కావాలంటే రూ.లక్ష కోట్లు కావొచ్చని జూపల్లి పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద 160 టీఎంసీల లభ్యత దృష్ట్యా గ్రావిటీ ద్వారా నీళ్లు తేవచ్చని, పాలమూరురంగారెడ్డికి 90 టీఎంసీల నికర జలాలు సాధించి తీరుతామని తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను బీఆర్ఎస్ ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్న ఆయన, కృష్ణా జలాల్లో తెలంగాణకు 62 శాతం వాటాపై హక్కు ఉందని స్పష్టం చేశారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీ, వేల టీఎంసీలు తీసుకెళ్లిందని ఆరోపించారు. పాలమూరురంగారెడ్డికి త్వరలోనే నీటి కేటాయింపులు సాధిస్తామని, ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎంను కలిశామని చెప్పారు. పాలమూరుకు అధిక నిధులు కేటాయించాలని సీఎంను కోరామన్న ఆయన, ప్రాజెక్టుల పూర్తికి అధిక నిధులు కేటాయించేలా ఒత్తిడి తెస్తామన్నారు.

# బండి భగీరథ్ పోక్సో కేసులో మరో సిట్ ఏర్పాటు

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**



తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన బండి భగీరథ్‌కు సంబంధించిన పోక్సో కేసు వ్యవహారంలో హైకోర్టు న్యాయమూర్తిపై సోషల్ మీడియాలో జరిగిన దుష్ప్రచారంపై దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. జడ్జిపై అనుచిత, అసత్య పోస్టులు పెట్టిన వ్యవహారాన్ని ఛేదించేందుకు ప్రభుత్వం ప్రత్యేక విచారణ బృందాన్ని (SIT) ఏర్పాటు చేసింది. ఈ కేసులో ఇప్పటికే ప్రధాన నిందితుడు రాయసం దామోదర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోగా, ఈ వివాదంతో సంబంధం ఉన్న మరి కొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. ఈ కేసులన్నింటినీ సమగ్రంగా దర్యాప్తు చేసేందుకు జాయింట్ సీపీ శ్వేత నేతృత్వంలో ఈ SITను ఏర్పాటు చేస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వివాదానికి గల కారణాలను పరిశీలిస్తే.. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్‌కు గనుక ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే, ఆ హైకోర్టు జడ్జి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పదవి ఇస్తారంటూ సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేశారు. న్యాయ వ్యవస్థ ప్రతిష్టను మసకబార్చేలా సాగిన ఈ ప్రచారంపై ఈ నెల 16న హైకోర్టు రిజిస్ట్రార్ చార్మినార్ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ప్రాథమిక విచారణ అనంతరం చార్మినార్ పీఎస్ నుండి ఈ కేసును సైబర్ క్రైమ్ విభాగానికి బదిలీ చేశారు. తాజాగా ఈ వ్యవహారంలో ఉన్న కుట్ర కోణాలను, ఇతర నిందితుల పాత్రను పూర్తిగా బయటపెట్టేందుకు జాయింట్ సీపీ శ్వేత ఆధ్వర్యంలోని 'సిట్' రంగంలోకి దిగారు.

**భగీరథ్‌ను కస్టడీకి కోర్టును కోరనున్న పోలీసులు**

బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసులో మరిన్ని కీలక వివరాలు, ఆధారాలను సేకరించేందుకు నిందితుడు బండి భగీరథ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. హై ప్రొఫైల్ కేసు కావడం, ప్రతిపక్షాల నుంచి విమర్శలు రావడంతో ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో అన్ని కోణాలను లోతుగా విచారించాల్సి ఉన్నందున, భగీరథ్‌ను వారం రోజుల పాటు తమ పోలీసు కస్టడీకి అప్పగించాలని దర్యాప్తు అధికారులు కోర్టు కోరే అవకాశం ఉంది. కోర్టు అనుమతి లభిస్తే నిందితుడిని కస్టడీలోకి తీసుకుని సుదీర్ఘంగా విచారించనున్నారు.

**భగీరథ్ స్నేహితుల్ని విచారించిన పోలీసులు**

బండి భగీరథ్ స్నేహితులను పేట్ బషీరాబాద్ పీఎస్‌లో పోలీసులు సోమవారం నాడు విచారించారు. ఆ ఘటన జరిగిన రోజు అసలేం జరిగింది, ఎంత మంది ఉన్నారు, ఎందుకు కలిశారు అనే విషయాలపై ఆరా తీశారు. విచారణలో భాగంగా పోలీసులు వారి స్టేట్మెంట్స్ రికార్డు చేశారు.

నిందితుడు బండి భగీరథ్‌పై పోలీసులు మరింత కఠినమైన బీఎన్ఎస్ సెక్షన్‌ను చేర్చారు. ఒకరిపై పలు మార్లు అత్యాచారానికి పాల్పడినట్లు అభియోగాలు ఉండటంతో పోలీసులు ఈ కొత్త సెక్షన్‌ను నమోదు చేశారు. బండి భగీరథ్‌పై భారతీయ న్యాయ సంహిత (BNS) లోని 64(2)(m) సెక్షన్‌ను పోలీసులు అదనంగా చేర్చారు. తీవ్రమైన నేరాలకు సంబంధించిన ఈ సెక్షన్‌ను చేర్చడంతో నిందితుడికి చట్టపరంగా ఇబ్బందులు మరింత పెరగనున్నాయి. ఈ కొత్త సెక్షన్ ప్రకారం తప్పు చేసినట్లు రుజువైతే భగీరథ్‌కు 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు.





# జలమండలి జీఎం కుమార్ ఇళ్లపై ఏసీబీ దాడులు

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో అవినీతి అధికారులపై ఏసీబీ ఫోకస్ చేసింది. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ అధికారి లక్ష్యంగా యాంటీ కరప్షన్ బ్యూరో (ACB) అధికారులు దాడులు చేపట్టారు. రెడ్ హిల్స్ జలమండలి జనరల్ మేనేజర్ అనంత లక్ష్మి కుమార్ లక్ష్యంగా ఏసీబీ అధికారులు మంగళవారం ఉదయం ఆకస్మిక దాడులు చేపట్టారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8 విభిన్న ప్రాంతాలలో ఏకకాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. మల్లాపూర్‌లోని జీఎం కుమార్ స్వగృహంలో ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీ ఖాన్ స్వయంగా రంగంలోకి దిగి ఈ తనిఖీలను పర్యవేక్షిస్తున్నారు. జలమండలి జీఎం కుమార్ నివాసంతో పాటు ఆయనకు అత్యంత సమీప బంధువుల ఇళ్లలోనూ సోదాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ తనిఖీల్లో అధికారులకు భారీ ఎత్తున నగదు పట్టుబడింది. ఇంట్లో కుప్పలుగా పడి ఉన్న నోట్ల కట్టలను చూసి ఏసీబీ అధికారులే ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. స్వాధీనం చేసుకున్న నగదు అత్యధికంగా ఉండటంతో, దానిని ఖచ్చితంగా లెక్కించేందుకు అధికారులు ప్రత్యేకంగా క్యాష్ కౌంటింగ్ మెషీన్లను తెప్పించారు.

**రూ.100 కోట్ల ఆస్తులు గుర్తించిన ఏసీబీ..**

జలమండలి మేనేజర్ అనంత లక్ష్మి కుమార్ నివాసాల్లో ఏసీబీ అధికారులు తనిఖీల్లో 100 కోట్ల (మార్కెట్ విలువ ప్రకారం ) ఆస్తులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మల్లాపూర్ తో పాటు బంధువుల నివాసాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఇంట్లో కోటి 10 లక్షల నగదుతో పాటు సుమారు 1 KG బంగారు ఆభరణాలు గుర్తించారు. లభ్యమైన డాక్యుమెంట్స్ ప్రకారం హైదరాబాద్ లో గేటెడ్ కమ్యూనిటిలలో 3 ఫ్లాట్స్.. 6 ఓపెన్ ఫ్లాట్స్ ఉన్నాయి. నిజామాబాద్ లో 3 ఎకరాల భూమి ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో భారీగా ఆస్తులు ఉన్నాయని ఏసీబీ అధికారులు గుర్తించారు. బ్యాంక్ లాకర్స్ ఓపెన్ చేసి అందులో ఏముందో చెక్ చేయనున్నారు.పట్టుబడిన ఈ భారీ నగదు, ఇతర ఆస్తుల వివరాలకు సంబంధించిన డాక్యుమెంట్లపై దర్యాప్తు బృందం ప్రస్తుతం ఆరా తీస్తోంది. ఈ దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు, లభించిన మొత్తం ఆస్తుల విలువ ఎంత అనేది సోదాలు ముగిసిన అనంతరం అధికారులు అధికారికంగా వెల్లడించనున్నారు. జీఎం కుమార్ స్థిర, చరాస్తుల వివరాలపై అధికారులు ఆరా తీస్తున్నారు

# నిరుద్యోగులకు రేవంత్ సర్కారు గుడ్ న్యూస్

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**




తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న లక్షల మంది నిరుద్యోగులకు రేవంత్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్‌ల్లో ప్రత్యక్ష నియామకాల కోసం నిర్దేశించిన గరిష్ట వయోపరిమితిని మరో 10 ఏళ్లపాటు పెంచుతూ ప్రభుత్వం మంగళవారం ఏళ్ల వరకు ఓసీ అభ్యర్థులు ఉద్యోగాలకు అప్లై చేయవచ్చు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు జీవో జీవో నెంబర్ 86 నుంచి విడుదల చేశారు. ఈ నిర్ణయంతో ఇప్పటి వరకు 34 ఏళ్లుగా ఉన్న గరిష్ట వయోపరిమితి ఇప్పుడు 44 ఏళ్లకు చేరుకుంది. ఈ పెంపు కేవలం ఒక ఏడాదిపాటు అమలులో ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పుడు కొత్తగా వచ్చిన జీవో ప్రకారం ఓసీ అభ్యర్థులు 44 ఏళ్ల వరకు ప్రభుత్వ ఉద్యోగాలకు అప్లై చేసుకోవచ్చు. మిగతా కేటగిరిల రిజర్వేషన్ బట్టి వారి వయోపరిమితి పెరుగుతుంది.

తెలంగాణ రాష్ట్ర అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్, 1996 ప్రకారం... ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ట వయోపరిమితి 34 ఏళ్లుగా నిర్ణయించారు. అయితే రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్య, నోటిఫికేషన్ల జారీలో జరిగిన ఆలస్యం దృష్ట్యా, అభ్యర్థులు వయసు దాటిపోతున్నామనే ఆందోళనలో ఉన్నారు. దీనిని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వ, రాబోయే ఒక ఏడాది కాలంలో ఇచ్చే నోటిఫికేషన్లకు పదేళ్ల వయసు అదనపు సడలింపును ప్రకటించింది. అంటే ఓపెన్ కేటగిరి అభ్యర్థులు 44 ఏళ్ల వయసు వరకు పోటీ పడవచ్చు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర రిజర్వేషన్ వర్గాలకు ఈ 44 ఏళ్లకు అదనంగా వారి వారి కేటగిరి సడలింపు వర్తిస్తాయి.

చైన్ స్నాచర్లే కాదు చీరలెత్తి చూసే దరిద్రులూ ఉన్నారు హైదరాబాద్‌లో జరిగిన ఈ సీసీటీవీ దృశ్యాలు చూస్తే అసహ్యం వేస్తుంది!

ఈ వయోపరిమితి పెంపునకు కారణాలు రెండు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షల మంది నిరుద్యోగ యువత, తాము వయోపరిమితి ముగిసే దశలో ఉన్నామని, గత కొన్నేళ్లుగా సరైన నోటిఫికేషన్లు లేకపోవడం వల్ల తమకు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు పంపారు. వారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

**గతంలో 12 ఏళ్లకు పెంపు**

గతంలో ఫిబ్రవరి 8, 2024న ప్రభుత్వం జీవో నంబర్ 30ని విడుదల చేసింది. ఆ సమయంలో వయోపరిమితిని పదేళ్లకు అదనంగా మరో రెండేళ్లు పెంచి మొత్తం 46 ఏళ్లకు పెంచారు. అయితే ఈ జీవో గడువు 2026 ఫిబ్రవరితో ముగిసింది. దీంతో వయోపరిమితి మళ్లీ ప్రాథమిక స్థాయి అయిన 34 ఏళ్లకు పడిపోయింది. ఈ గ్యాప్‌ను భర్తీ చేయడానికి, కొత్త నోటిఫికేషన్లలో అభ్యర్థులకు అవకాశం కల్పించడానికి ప్రభుత్వం కొత్త జీవోను తీసుకొచ్చింది.





# 23న యాదాద్రిలో క్యాబినెట్ భేటీ

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర మంత్రివర్గ భేటీ వాయిదా పడింది. గురువారం జరుగాల్సిన క్యాబినెట్ సమావేశాన్ని 23వ తేదీన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద క్యాబినెట్ భేటీ కానున్నట్టు తెలిసింది. వాస్తవానికి గురువారం సచివాలయంలోనే సమావేశం ఉంటుందని సీఎస్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. అదేరోజు కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కరాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఇదే కార్యక్రమంలో ఇతర మంత్రులు కూడా కొందరు కుటుంబ సమేతంగా వెళ్లనున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే క్యాబినెట్ భేటీని వాయిదా వేశారు. ఈ నెల 23న సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రిలో పర్యటించనుండగా, అదేరోజు అక్కడే క్యాబినెట్ భేటీ నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఈ క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నది. జూన్ 2వ తేదీ నుంచి అమలు చేయాలని నిర్ణయించిన పలు కొత్త పథకాలకు ఈ సమావేశంలో చర్చించి మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉన్నది.

**100 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**

యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రూ.100 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి భవానీశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ నిధులతో కొండపైన నిత్య కల్యాణమండపం, తిరుమాఢ వీధుల్లోకి వెళ్లేందుకు మెట్లమార్గం, దీక్షాపరుల మండపం, వసతిగృహాలు, ఫ్యాబ్రిక్ షెడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతారని పేర్కొన్నారు. కంచికామకోటి పీఠాధిపతులు, శంకర విజయేంద్ర సరస్వతితో కలిసి టెంపుల్ సిటీపై 15 ఎకరాల్లో రూ.43 కోట్లతో నిర్మిస్తున్న వేదపాఠశాల భవన నిర్మాణానికి సీఎం భూమిపూజ చేస్తారని పేర్కొన్నారు.

# మళ్లీ పెట్రోల్, డీజిల్ బాదుడు

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే పెట్రోల్, డీజిల్ ధరలు మంగళవారం మరోసారి పెరిగాయి. ఈ పెంపు తక్షణమే అమల్లోకి వచ్చింది. దేశవ్యాప్తంగా అన్ని వేరియంట్లకూ లీటరుకు 90పైసలు చొప్పున పెంచారు. నాలుగేండ్ల విరామం తర్వాత ఈ నెల 15న లీటరుకు రూ.3 పెరిగినప్పటి నుంచి తాజా పెంపును కూడా కలుపుకుంటే మొత్తంగా రెండు ఇంధనాల రిటైల్ ధరలు రూ.3.90 చొప్పున పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు, ప్రజలు ఆందోళనలు చేస్తున్నా... పట్టించుకోకుండా ధరలను వరుసగా పెంచుకుంటూ పోవడంపై ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబయి, చెన్నైలతో పోల్చుకుంటే కోల్‌కతాలో వీటి ధరలు బాగా పెరిగాయి. కోల్‌కతాలో పెట్రోల్ 96పైసలు పెరిగి లీటరు రూ.109.70కి చేరుకుంది. డీజిల్ 94పైసలు పెరిగి లీటరు రూ.96.07కి చేరింది. తాజా పెంపుతో ఢిల్లీలో ప్రస్తుతం లీటరు పెట్రోల్ ధర రూ.98.64గా వుండగా, డీజిల్ 91పైసలు పెరిగి లీటరు రూ.91.58కి చేరుకుంది. ముంబయిలో 91పైసలు పెరిగి లీటరు పెట్రోల్ రూ.107.59కి చేరుకోగా, డీజిల్ 94పైసలు పెరిగి రూ.94.08కి చేరింది. చెన్నైలో వరుసగా పెట్రో, డీజిల్ ధరలు లీటరుకు రూ.104.49, రూ.96.11గా వున్నాయి. ఈ నగరంలో పెట్రోల్ లీటరుకు 82పైసలే పెరగగా, డీజిల్ 86పైసలు పెరిగింది. ఇంక ఇతర మెట్రో నగరాల్లో దాదాపుగా 90పైసలే పెరిగింది.

సామాన్యులను దోచుకుంటున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. "నేపథ్యాన్ని సిద్ధం చేసుకుని, పొదుపు గురించి బోధిస్తూ, తమ వైఫల్యాల భారాన్ని మాత్రం ప్రజలపైకి తోసేసున్నారు – ఈ ప్రయత్నం పూర్తిస్థాయిలో సాగుతోంది."అని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సామాన్యుడిని దోచుకోవడం, అదానీని కాపాడడం ఇదే మోడీజీ లోపభూయిష్టమైన నమూనా అని ఆయన విమర్శించారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి కేంద్రప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు చెప్పాల్సి వుందని అన్నారు. రష్యా చమురు కొనుగోలును ప్రస్తావిస్తూ, "విశ్వగురునంటూ గొప్పలు చెప్పకునే మోడీజీ, ఒక నెల రోజుల పాటు రష్యా చమురు కొనేందుకు అనుమతి ఇవ్వాలంటూ అమెరికాను వేడుకున్నారు. ప్రతీసారీ ఆయన ఇదే చేస్తూంటారు. 140కోట్ల మంది భారతీయుల అభిమానాన్ని ఆయన ఈ రకంగా దెబ్బతీస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఈ స్థాయిలో ఇలా చేయలేదు." అని ఖర్గే విమర్శించారు. ప్రభుత్వ కథనం ప్రకారం మనను అనుమతించినట్లైతే, ఇలా పెట్రో, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై ఎందుకు భారం మోపుతున్నారు? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీలో దూరదృష్టి లోపించిందని, నాయకత్వ లోపం వుందని ఆయన వ్యాఖ్యానించారు.

# ప్రియుడి కోసం కన్నకుమార్తెను చంపేసిన తల్లి

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**



నవమాసాలు మోసి, పురిటి నొప్పులు భరించి భూమ్మీదకు తీసుకొచ్చిన తన ప్రతిరూపాన్ని ఏ తల్లైనా ఛిదిమేస్తుందా? పిల్లలకు చిన్న గాయమైతేనే కన్నపేగు విలవిల్లాడుతుంది. కానీ కొందరు తల్లులు తమ కడుపున పుట్టిన బిడ్డలనే కడతేర్చుతున్నారు. అది కూడా ముక్కుపచ్చలారని పసివాళ్లను. భర్త వదిలేడంతో తప్పటడుగులు వేసిన ఓ మహిళ, అనైతిక బంధం మత్తులో మునిగి మానవత్వాన్నే మరిచింది. పేగు తెంచుకున్న బిడ్డ అని కూడా చూడలేదు. అభంశుభం ఎరుగని ప్రాయమని కనికరించలేదు. లాలించి, పాలించి, దీవించాల్సిన తల్లే బిడ్డను కిరాతకంగా కడతేర్చింది. వివాహేతర సంబంధాలు పచ్చని సంసారాల్లో చిచ్చు రేపుతున్నాయి. ఇటీవల కాలంలో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. అలానే ఈ ఘటనలో ప్రియుడి మోజులో పడి తన ఆరేళ్ల బిడ్డను హతమార్చిందో తల్లి. మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయగా, తల్లే హత్య చేసినట్లు తేలింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఓల్డ్ అల్వాల్ అంబేద్కర్ నగర్ చెందిన యాదగిరికి ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె రేఖను 2020లో రాజు అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. పెళ్లైన కొద్దిరోజులకే రేఖ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. చిన్నారి పేరు తన్విక. అయితే వివాహానికి ముందే ఆమె గర్భవతి అన్న విషయం దాచిపెట్టడంతో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి విడిపోయారు. ఇదే సమయంలో తండ్రి యాదగిరి అంబేద్కర్‌నగర్‌లోని సొంతింటిని అమ్మి ఓల్డ్ అల్వాల్కు నివాసం మార్చారు. అప్పటి నుంచి రేఖ తన కుమార్తెతో కలిసి తల్లిదండ్రుల వద్దే ఉంటోంది. ఈ క్రమంలోనే ఓల్డ్ అల్వాల్లో ఓ కిరాణా దుకాణంలో పని చేసే 21 ఏళ్ల సాయితో రేఖకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది.

ప్రియుడి మోజులో పడిన రేఖ ఎలాగైనా సరే సాయిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే పెళ్లి చేసుకోవాలని అతడిని ఒత్తిడి చేసింది. కానీ రేఖకు అప్పటికే పెళ్లై ఆరేళ్ల కుమార్తె ఉండటంతో పెళ్లికి సాయి ససేమిరా అన్నాడు. రేఖ నంబర్ బ్లాక్లో పెట్టి దూరం పెట్టాడు. ఈ క్రమంలో యాదగిరి కుటుంబం మళ్లీ అంబేద్కర్ నగర్లో ఓ అద్దె ఇంట్లోకి మారింది. తన ప్రియుడు దూరం కావడానికి తన కుమార్తె తన్వికనే అడ్డుగా ఉందని ఆ కన్న తల్లి భావించింది. ప్రియుడి కోసం అడ్డొస్తున్న ఆ పసిప్రాణాన్ని అడ్డు తొలగించుకోవాలని కఠిన నిర్ణయం తీసుకుంది. బిడ్డను అంతం చేయడానికి పథకం వేసింది. ఈ నెల 16న ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఆరేళ్ల తన్వికను మేడపైకి తీసుకెళ్లింది. కనికరం లేకుండా ఆ చిన్నారిని నీటి ట్యాంకులో పడేసింది. ప్రాణాల కోసం ఆ పాప గిలగిలా కొట్టుకుంటున్నా ఆ తల్లి గుండె కరగలేదు. ట్యాంక్ మూతపెట్టి, అందులో పూర్తిగా నీళ్లు నింపి అత్యంత కిరాతకంగా హత్య చేసింది. ఆపై ఏమీ తెలియనట్లు కిందకు వచ్చి తన కుమార్తె కనిపించడం లేదంటూ నాటకం ఆడింది. ఆదివారం సాయంత్రం ట్యాంక్లో తన్విక నిర్జీవంగా పడి ఉండటాన్ని గమనించిన రేఖ సోదరి శ్వేత, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

రంగంలోకి దిగిన అల్వాల్ పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. కుమార్తెను పైకి తీసుకెళ్లిన రేఖ ఒంటరిగా కిందకు రావడం గుర్తించారు. రేఖను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించడంతో ఆ కర్కశ తల్లి అసలు నిజం ఒప్పుకుంది. రేఖతో పాటు ఆమె ప్రియుడిపై కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహేతర సంబంధాలు పచ్చని కుటుంబాల్లో ఎలాంటి చిచ్చు పెడుతున్నాయో, ఎన్ని అమాయక ప్రాణాలను బలి తీసుకుంటున్నాయో చెప్పడానికి ఈ దారుణ ఘటనే సజీవ సాక్ష్యం. క్షణికమైన శారీరక సుఖం కోసం విచక్షణ కోల్పోతే ఎలాంటి అనర్థాలు జరుగుతాయో ఈ ఉదంతం కళ్లకు కడుతోంది.



# ప్రధాని మోదీ ఆర్థిక విధానాలు విఫలం

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

భారత్‌లో ఎవరూ అడ్డుకోలేనటువంటి తీవ్రమైన ఆర్థిక తుపాను రాబోతుందని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. ప్రధాని మోదీ ఆర్థిక విధానాలు విఫలమవుతున్నాయని, ఆ తర్వాత వాటిల్లే భారీ నష్టాన్ని సామాన్యుడే ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. రాయ్‌బరేలీలో ఓ సభలో పాల్గొన్న రాహుల్, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను తప్పుబట్టారు. శ్రామిక వర్గాన్ని నష్టపరిచి, బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక వ్యవస్థను రూపొందించారని దుయ్యబట్టారు. పౌరులను విదేశీ ప్రయాణాలను తగ్గించుకోమని కోరుతున్న ప్రధాని, తాను మాత్రం తరచూ విదేశాలకు వెళుతున్నారని విమర్శించారు. సమస్య పెట్రోల్, విద్యుత్ వాహనాలతో కాదని, అది ద్రవ్యోల్బణంతో అని ప్రధాని అర్థం చేసుకోవాలని సూచించారు. వెంటనే చర్యలు తీసుకుని దేశాన్ని రక్షించాలని కోరారు.

**ప్రభుత్వాన్ని మార్చాలని ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు**

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వాన్ని మార్చకపోతే దేశం మనుగడ సాగించలేదని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజకీయ వాస్తవాలపై ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన లోపించడం వల్లే ఎంజీఎన్ఆర్ఈజీఏ వంటి గ్రామీణ సామాజిక భద్రతా కార్యక్రమాలు పూర్తిగా రద్దు అవుతున్నాయని, చిన్న రైతులు ఆర్థికంగా నాశనమవుతారని హెచ్చరించారు. మరోవైపు దేశ అగ్ర నాయకులు మాత్రం కార్పొరేట్ సామాజిక కార్యక్రమాలకు హాజరుకావడానికే దృష్టి సారిస్తున్నారని ఆరోపించారు.

**'రైతులు నాశనమవుతారు- పేదలు తుడిచిపెట్టుకుపోతారు'**

"ప్రజలు మేల్కొని రాజకీయాలపై అవగాహన పెంచుకోవాలి. మీరు ఈ ప్రభుత్వాన్ని మార్చకపోతే ఈ దేశం మనుగడ సాగించదు. ఎంజీఎన్ఆర్ఈజీఏ రద్దు చేస్తారు. రైతులు నాశనమవుతారు. పేదలు తుడిచిపెట్టుకుపోతారు. కానీ మోదీ, అమిత్ షా సహా దేశ నాయకులందరూ అంబానీ ఇంట్లో జరిగిన పెళ్లికి హాజరవుతుంటారు. గతంలో ప్రజలు తమ ఇంటి పొదుపును తమ ఇళ్లలోనే ఉంచుకునేవారు. అయితే, ఇప్పుడు మోదీ ఆ డబ్బును మీ జేబుల నుంచి దోచుకుని అదానీ, అంబానీలకు, తన అనుచరులకు అప్పగించారు. వారు జీఎస్టీ పేరుతో నిధులను పక్కదారి పట్టిస్తున్నారు." అని రాహుల్ గాంధీ అన్నారు.

రెండు రోజుల పర్యటన కోసం ఉత్తర్ ప్రదేశ్ కు వచ్చిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలైన రాయ్‌బరేలీ, అమేఠీ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు.మంగళవారం ఉదయం లఖ్నవూ విమానాశ్రయంలో దిగిన ఆయన, అక్కడి నుంచే నేరుగా తన నియోజకవర్గమైన రాయ్‌బరేలీ వెళ్లారు. విమానాశ్రయంలో రాహుల్ గాంధీకి ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్, ఇతర నేతలు స్వాగతం పలికారు.



# 2.60లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**తుంగతుర్తి,తెలంగాణ చౌరస్తా:**

ఇప్పటివరకు దాదాపుగా జిల్లాలో 2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద వారు మాట్లాడుతూ.... అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అన్ని కేంద్రాల్లో హమాలీలు, లారీ కొలతలు లేకుండా అన్లోడింగ్ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తిచేసే విధంగా చూస్తామని వివరించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి లారీల్లో మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరతతో ధాన్యం తరలింపు జరగడంలేదని కేంద్రాల నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వారి వెంట తహశీల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, ఎంపీఓ, వ్యవసాయ శాఖ ఏడీఏ రమేష్ బాబు, ఎస్ఐ క్రాంతికుమార్,ఏపీఎం యాదమ్మ, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.



# అన్నదాతల సమస్యకు తక్షణ పరిష్కారం

- జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

**ధన్వాడ,తెలంగాణ చౌరస్తా:**

తమకు న్యాయం చేయాలని కోరిన అన్నదాతలకు జిల్లా పాలన అధికారి అప్పటికప్పుడే స్పందించి పరిష్కారం చూపేందుకు సంబంధిత అధికారికి ఫోన్ చేసి అక్కడిక్కడే ఆదేశాలు జారీ చేశారు.మంగళవారం నారాయణపేట జిల్లా,ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహ పరిశీలనకు వచ్చిన కలెక్టర్ సీహెచ్ ప్రియాంకను మండలానికి చెందిన కొంత మంది రైతులు కలసి తాము కొనుగోలు కేంద్రంలో విక్రయించిన ధాన్యంలో మరికల్ వేంకటేశ్వర రైస్ మిల్లు యజమాని కోత విధించినట్లు రైతులు కలెక్టర్ తో మొర పెట్టుకున్నారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్ కు ఫోన్ చేసి రైతులకు మిల్లు యజమాని విధించిన కోతపై విచారణ చేసి సాయంత్రం వరకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.రైతులకు న్యాయం చేయాలని అధికారికి సూచించారు.దీంతో ఆ రైతులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తిచేయాలి

- జడ్పీ సీఈఓ శిరీష

**తెలంగాణ చౌరస్తా,నడిగూడెం:**

నడిగూడెం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి శిరీష తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మంజూరైన 40 లక్షల రూపాయలతో నడిగూడెం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్డు నిర్మాణ పనులను నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలిసి మంగళవారం పరిశీలించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ షెడ్డు నిర్మాణ పనులలో నాణ్యతలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఆమె వెంట జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి మహాలక్ష్మి,ఎంపీడీవో మాల్సుర్ నాయక్,ఎంపీఓ విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఇ లావణ్య,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా లింగయ్య, గుండు మహేందర్ ప్రసాద్ ఉన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీడీవో

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**

నారాయణపేట మండలం, కోటకొండ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గ్రామ సర్పంచ్ వెంకట్రాములు,పంచాయతీ కార్యదర్శి చాణిక్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. నారాయణపేట ఎంపీడీవో సుదర్శన్ లబ్ధిదారులతో మాట్లాడుతూ ఎవరు ఎలాంటి ఇబ్బంది ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు.ఇసుక కావాలంటే ఆన్లైన్లో బుక్ చేసుకుని తెప్పించుకోవాలని పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అందుబాటులో ఉందని తెలియజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభంజన్,బొల్లు రాము,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కావలి నవీన్, మాజీ వార్డు మెంబర్ చెవుల మల్లేష్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

- కమిటీ సభ్యులకు, జిల్లాకు 4 కార్డులు ఇస్తామంటే తిరస్కరణ
- ఎంపానెల్ పత్రికల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇవ్వాలని తీర్మానం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌కు కమిటీ సభ్యుల వినతి




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ చౌరస్తా :**

ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీవో 252 నిబంధనలు పాత్రికేయులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్ ముందు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పెద్ద పత్రికల విషయంలో నిబంధనల ప్రకారం ప్రస్తుతానికి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో పాటు జిల్లాకు కేవలం నాలుగు కార్డులు మాత్రమే అందిస్తామని జిల్లా పౌరసంబంధాల అధికారి (డీపీఆర్ఓ) ప్రస్తావించారు. అయితే ఈ ప్రతిపాదనను జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తిరస్కరించారు. తమకు ఇప్పుడు కార్డులు అవసరం లేదని, జిల్లాలోని మండలాల రిపోర్టర్లందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించినప్పుడే తాము కూడా తీసుకుంటామని కమిటీ సభ్యులు కలెక్టర్‌కు స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే తొలుత పెద్ద పత్రికలకు నాలుగు కార్డులను మంజూరు చేస్తున్నామని కలెక్టర్ అంకిత్ ఈ సందర్భంగా తెలిపారు. దీనిపై కమిటీ సభ్యులు స్పందిస్తూ, జిల్లా వ్యాప్తంగా మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కార్డులు ఇచ్చినప్పుడే ఆ నాలుగు కార్డులను కూడా తీసుకుంటామని తేల్చిచెప్పారు. ఎంపానెల్‌లో ఉన్న ప్రతి పత్రికకు, ఎలక్ట్రానిక్ ఛానళ్లకు, కేబుల్ ఛానళ్లకు సైతం పాత పద్ధతిలోనే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని వారు పట్టుబట్టారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, జిల్లాలో ఏ ఒక్క రిపోర్టర్‌కు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల డిమాండ్లు ఏమైనా ఉంటే దరఖాస్తు రూపంలో సమర్పించాలని ఆయన సూచించారు.ఈ క్రమంలో పెద్ద పత్రికలకు జిల్లా కేంద్రంతో పాటు కార్పొరేషన్, భద్రాచలం టెంపుల్ ఏరియా, నియోజకవర్గాల వారీగా కార్డులు ఇవ్వాలని కమిటీ సభ్యులు కోరారు. అలాగే ఎలక్ట్రానిక్ మీడియాకు జిల్లాలో 9 కార్డులు, కేబుల్ ఛానళ్లకు కూడా డిస్ట్రిక్ట్ కార్డులు మంజూరు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కలెక్టర్‌కు సమర్పించారు. ఈ తీర్మాన కాపీని స్వీకరించిన కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. వెంటనే ఐఎన్‌పీఆర్ (ఐ &పిఆర్ ) కమిషనర్‌తో మాట్లాడి జిల్లాలోని జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ అజ్గర్ హుస్సేన్, కమిటీ సభ్యులు కల్లోజీ శ్రీనివాస్, బి.వి. రమణారెడ్డి, వట్టికొండ రవి, ఎం.ఎ. వాహెద్, జి. వెంకటేశ్వర్లు, మొబగాపు ఆనంద్, మాటేటి మధు, ఎండి. యాకుబ్ పాషా, నాగ చంద్ర, ప్రశాంత్, ఆర్టీసీ అధికారి వై.ఎన్. రావు, పిల్లి రాజేష్, ఫణికుమార్, మోక్షిత్ మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలన

**కూకట్ పల్లి,తెలంగాణ చౌరస్తా:**



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్-2 కాలనీలో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షిస్తూ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని గుత్తేదారుడికి సూచించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి.ఏ.సీ చైర్మన్ అరేకపూడి గాంధీ సహకారంతో ఆల్విన్ కాలనీ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరే విధంగా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని అన్నారు. తులసి నగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న నూతన డ్రైనేజీ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను వెంకటేష్ గౌడ్ కోరారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పోశెట్టి గౌడ్, నాగేష్ గౌడ్, అభి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్లుల దోపిడీని అరికట్టాలి

- ఏఐయుకెఎస్ కొండ నర్సిములు

**మద్దూర్,తెలంగాణ చౌరస్తా:**



రైతులు పండించిన వరి (సన్నరకము) ధాన్యాన్ని మిల్లు యజమానులు మద్దూరు మండలంలోని చెన్వార్,అప్పిరెడ్డిపల్లి సెంటర్ ల నుండి రైతుల నుండి నేరుగా సెంటర్ యాజమాన్యం మిల్లులకు పంపిస్తున్నది.అక్కడ మిల్లు యజమానులు ఒక బస్తాకు రెండున్నర కేజీలపై కోత పెట్టి రైతుల నుండి ధాన్యాన్ని దోచుకుంటున్నారు.సంబంధిత అధికారులు మిల్లును సంప్రదించి విచారణ జరిపి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ నర్సిములు కోరారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



# సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**సికింద్రాబాద్ తెలంగాణ చౌరస్తా:**

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తుకు గరిష్ట వయోపరిమితిని 34 ఏళ్ళ నుండి 44 ఏళ్ళకు పెంచటాన్ని హర్షిస్తూ మంగళవారం ఓయూ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిరుద్యోగ జెఏసి డాక్టర్ కోటూరి మానవతారాయ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మానవతా రాయ్ మాట్లాడుతూ న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా సుమారు 40 వేల ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు.కొంతమంది వారి రాజకీయ ప్రయోజనాలకోసం ఆర్థిక ప్రయోజనాల కోసం కృత్రిమ నిరుద్యోగ నాయకుల అవతారమెత్తారని వారి ఉచ్చులో నిజమైన నిరుద్యోగులు పడొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు కొప్పుల ప్రతాప్ రెడ్డి,తెలంగాణ ఉద్యమకారుల జెఏసి నాయకులు రాథోడ్ రవీంద్ర నాయక్,నిరుద్యోగ జెఏసి నాయకులు జగన్నాథ్ యాదవ్,అశోక్,హేమంత్ చౌదరి,నాగార్జున,దేవ్ లాల్ విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.





# పడమటి నర్సాపురం సబ్‌సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ

- డీఎంహెచ్ఓ డా. తుకారాం రాథోడ్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,తెలంగాణ చౌరస్తా :**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ తుకారాం రాథోడ్ జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పడమటి నర్సాపురం సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా ఆయన సబ్ సెంటర్‌లోని సిబ్బంది హాజరు పట్టికలను, వివిధ రికార్డులను రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యకలాపాలను స్వయంగా మానిటర్ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందితో డీఎంహెచ్ఓ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రస్తుత కాలాను గుణ వ్యాధులపై సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని సూచించారు. గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా ఉండటానికి గ్రామస్థులకు తగిన అవగాహన కల్పిస్తూ, వ్యాధి నివారణ చర్యలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా చేపట్టాలని ఆయన ఆదేశించారు. సిబ్బంది అందరూ విధి నిర్వహణ సమయాలను కచ్చితంగా పాటించాలని, విధులకు సమయానికి హాజరవుతూ ప్రజలకు ఎల్లప్పుడూ మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# నానో యూరియా వల్ల ఎరువుల ఖర్చు తగ్గుతుంది

- శాస్త్రవేత్తలు డాక్టర్ మధుశేఖర్,రాజేష్

**మద్దూర్, తెలంగాణ చౌరస్తా:**

మద్దూర్ మండలంలోని పల్లెగడ్డ తండాలో “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు,నేల ఆరోగ్యం సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు.ముఖ్య అతిథులుగా తాండూర్ వ్యవసాయ పరిశోధనా కేంద్రం (ఏఆర్ఎస్) శాస్త్రవేత్త డాక్టర్ రాజేష్ రెడ్డి,పిజెటీఎస్ఏయు రాజేంద్రనగర్ శాస్త్రవేత్త డాక్టర్ మధుశేఖర్ పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి ఎ.ప్రవీణ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. శాస్త్రవేత్తలు రైతులకు మట్టి నమూనాల సేకరణ,మట్టి పరీక్షల ప్రాముఖ్యత నేల ఆరోగ్య కార్డుల ఆధారంగా ఎరువుల వినియోగంపై వివరించారు.అధిక దిగుబడులు సాధించాలంటే నేలలో పోషక లోపాలను గుర్తించి సమతుల్య ఎరువుల వినియోగం చేయాలని సూచించారు. అదే విధంగా నానో యూరియా వినియోగం వల్ల ఎరువుల ఖర్చు తగ్గడంతో పాటు పంటలకు సమర్థవంతమైన పోషకాలు అందుతాయని,పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతుందని వివరించారు.రైతులు సాంప్రదాయ యూరియాతో పోల్చితే నానో యూరియాను సరైన దశలో పిచికారీ చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని తెలిపారు.సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరిస్తూ,రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేల సారవంతత తగ్గే అవకాశముందని,సేంద్రియ ఎరువులు,జీవామృతం,ఘన జీవామృతం వంటి ప్రకృతి ఆధారిత పద్ధతులను అవలంబించాలని సూచించారు. రైతులు శాస్త్రవేత్తలను వివిధ వ్యవసాయ సమస్యలపై ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# బంగారం దిగుమతులపై పెంచిన సుంకాన్ని వెంటనే తగ్గించాలి

- బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు హరి నారాయణ భట్టడ్
- నిర్మానుష్యంగా సరాఫ్ బజార్,కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేత

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**

బంగారు దిగుమతులపై కేంద్రం పెంచిన సుంకాన్ని వెంటనే తగ్గించాలని నారాయణపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు హరి నారాయణ భట్టడ్ డిమాండ్ చేశారు.బంగారు దిగుమతులు, సిల్వర్ బులియన్ దిగుమతులపై పెరుగుతున్న నియంత్రణలు,ఏ ఏ స్కీం కింద బంగారు దిగుమతులపై విధించిన పరిమితులపై నారాయణపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒకరోజు బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పేట సరాఫ్ బజార్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరి నారాయణ భట్టడ్ మాట్లాడుతూ బంగారు వ్యాపార రంగానికి సంబంధించి లక్షలాది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని,అంతేకాకుండా బంగారు ధరల పెరిగితే నిరుపేదల పెళ్లిలు కూడా ఇబ్బందికరంగా మారే పరిస్థితులు ఉన్నాయన్నారు. బంగారు దిగుమతులపై నియంత్రణలు పెరగడం వల్ల దేశవ్యాప్తంగా బంగారు,వెండి సరఫరా వ్యవస్థలో అనిచ్చిత పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. దీని ప్రభావం పెద్ద వ్యాపారులకే కాకుండా చిన్న మరియు మధ్యతరగతి బంగారు దుకాణాలపై,బంగారు ఆభరణాల తయారీ కార్మికుల ఉద్యోగులపై ఎంతగానో ప్రభావం చూపుతుందన్నారు.దేశవ్యాప్తంగా జ్యువెలరీ పరిశ్రమ అనేది అత్యధిక ఉపాధిని కల్పించే ప్రధాన రంగమని గుర్తు చేశారు.బులియన్ మర్చంట్ రంగంలో పారదర్శకతతో సులభ వ్యాపార వాతావరణం కల్పించాలని కోరారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ లో అందించారు.సరాఫ్ నాగరాజ్,బులియన్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీకాంత్ చామకూర,కోశాధికారి వెంకటయ్య,షఫీ చాంద్,దస్తగిరి చాంద్,పవన్ కుమార్ వైకుంట్,వామన్ గేరి కార్తీక్,సాకేత్ భట్టడ్, సంగంనాథ్ హీరే మఠ్ లతో పాటు మరికల్,మక్తల్, మద్దూర్ మండలాల నుంచి బులియన్ వ్యాపారులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- **కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**
- **ఎర్రపహాడ్ ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక పలిశీలిన**

**నూతనకల్ తెలంగాణ చౌరస్తా:**

నూతనకల్ మండలంలోని ఎర్రపహాడ్ ధాన్య కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లారీల రవాణా, మిల్లులకు ఎగుమతి పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.సంబంధిత తహసిల్దార్లు, జీపీవోలు, సివిల్ సప్లై శాఖ సిబ్బంది ఇప్పటికే ఎగుమతి చేసిన మిల్లుల యజమానులతో సమన్వయం చేసుకుంటూ లారీలను త్వరితగతిన దింపేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ధాన్యం నిల్వలు ఎక్కువకాలం కేంద్రాల్లో ఉండకుండా తక్షణమే తరలింపులు పూర్తి చేయాలని సూచించారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు తమ ధాన్యాన్ని సురక్షితంగా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు పూర్తయ్యే వరకు తప్పనిసరిగా తార్పాలిన్ కప్పి ఉంచేలా కేంద్ర నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సునీత, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# దళితులపై వివక్షను తీవ్రంగా ఖండిస్తున్నాం

- **పెగడపల్లి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో.... వివక్షత**
- **కెవిపిఎస్ తక్షణ చర్యల డిమాండ్**
- **కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్**

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాల సందర్భంగా దళిత సమాజానికి చెందిన భక్తులను గుడిలోకి రాకుండా అడ్డుకోవడం,వారి పట్ల వివక్ష చూపడం అత్యంత విచారకరం,అమానుషం అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి అశోక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధునిక సమాజంలో ఇంకా ఇలాంటి కుల వివక్షా పూరిత సంఘటనలు జరగడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు అని పేర్కొన్నారు.భగవంతుని ముందు అందరూ సమానులే అనే భావనను తుంగలో తొక్కి, కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా దళితులను ఆలయ ప్రవేశం చేయకుండా నిరోధించడం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ప్రకారం అస్పృశ్యత ముమ్మాటికీ నేరమని ఆయన గుర్తుచేశారు.కేవీపీఎస్ డిమాండ్లలో భాగంగా...దళిత భక్తులను ఆలయంలోకి రాకుండా అడ్డుకున్న నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని ,బాధితులైన దళిత కుటుంబాలకు పోలీసు రక్షణతో ఆలయ ప్రవేశం కల్పించి, గౌరవప్రదంగా అమ్మవారి దర్శనం చేయించాలని,ఈ ఘటనపై రెవెన్యూ,పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరపాలని,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. కుల రహిత సమాజం కోసం పోరాడే ప్రతి ఒక్కరూ ఈ వివక్షను ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.బాధితులకు న్యాయం జరిగే వరకు కేవీపీఎస్ ఆధ్వర్యంలో పోరాటం ఆపబోమని కల్లేపల్లి అశోక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు సిపెల్లి రవీందర్ మోదంపల్లి శ్రావణ్ సాతూరి అనిల్ కొంగటి లింగమూర్తి ,మామిడిపల్లి బాపయ్య, అంబాల రాజేందర్, కుమ్మరి నవీన్ కుక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# ఎల్లమ్మ బోనాలలో కుల వివక్షత

- **ఎస్సీలను ఎల్లమ్మ గుళ్ళోకి రానీయని గౌడ్స్**
- **సంఘటనను నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించిన దళితులు**
- **రెవెన్యూ,పోలీస్ అధికారులు చెప్పిన వినని గౌడ కులస్తులు**
- **రాజకీయ లబ్ధి కోసమే కొందరు కులాల మధ్య చిచ్చు రేపుతున్నట్లు ఆరోపణలు**

**కాల్వశ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

రోజురోజుకు సాంకేతిక విప్లవం విస్తరిస్తున్న నేపథ్యంలో కొన్ని మారుమూల ప్రాంతాల్లో ప్రజలు మూఢవిశ్వాసాలతో కొట్టుమిట్టాడుతున్నారు.కుల వివక్షతను ప్రదర్శిస్తూ దళిత వర్గాలైన ఎస్సీలను గుళ్లోకి రానీయకుండా అడ్డుకుంటున్నారు.కులం పేరుతో దూషిస్తూ అవమానిస్తున్నారు.ప్రజల్ని చైతన్యపరచి,అన్ని కులాలు,మతాల ప్రజలు కలిసికట్టుగా సుఖసంతోషాలతో జీవించేలా ప్రోత్సహించాల్సిన కొందరు తమ పబ్బం గడుపుకోవడానికి,ప్రజల్ని విభజించి తమ వైపు తిప్పుకోవడానికి నిచానికి పాల్పడుతున్నట్లు పలువురు విశ్లేషకులు ఆరోపిస్తున్నారు.పెద్దపల్లి జిల్లా,కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో సోమవారం రాత్రి 11గంటల ప్రాంతంలో గౌడ కులస్తులు నిర్వహించిన ఎల్లమ్మ బోనాల సందర్భంగా దళిత వర్గాలైన ఎస్సీలను ఆలయ ప్రవేశానికి నిరాకరించడంతో ఆగ్రహించిన



ఎస్సీలు తెల్లవారు జామునుంచి ఉదయం 10 గంటలవరకు ఎల్లమ్మ బోనాలతో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు.మొదట రెవెన్యూ,పోలీస్ అధికారులు ఎంత చెప్పినా గౌడ కులస్తులు వినలేదు.చివరకు పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి,సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు,కాల్వశ్రీరాంపూర్ తహసిల్దార్ రాముడు,ఎస్ఐ వెంకటేష్‌లు ఇరు వర్గాలను సముదాయించి శాంతింప చేశారు. రోజురోజుకు కులాలు,మతాల మధ్య అంతరాలు తగ్గుతున్నాయని చంకలు గుద్దుకుంటూ సంబరపడుతున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం విచారకరం.పౌర హక్కుల దినోత్సవం సభల్లో రాజ్యాంగం విలువలు,హక్కులు,బాధ్యతలు, మూఢనమ్మకాలు గురించి తెలియజేస్తూ ప్రజల్ని చైతన్యవంతం చేయాల్సిన సంబంధిత అధికారులు పౌర హక్కుల సభలను తూతూ మంత్రంగా నిర్వహిస్తూ ఇలాంటి సంఘటనలకు కారణమవుతున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.మరో పక్క దళిత సామాజిక వర్గాన్ని చైతన్యపరిచి,వారి హక్కులు బాధ్యతలు,అభ్యున్నతిని గురించి తెలియజేయాల్సిన దళిత,అంబేద్కర్ సంఘాల నాయకులు తమ స్వార్థం,స్వలాభం కోసం అమాయక దళితుల్ని వాడుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొందరు నాయకులు కులాల మధ్య చిచ్చు పెడుతూ వారిని గ్రూపులుగా విభజిస్తూ తమ రాజకీయ పబ్బం గడపడానికి వాడుకుంటున్నారని సామాజిక విశ్లేషకులు ఆరోపిస్తున్నారు. గతంలో కొందరు నాయకులు శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీల్లో రెండు వర్గాలు సృష్టించి,ఉద్రిక్తత నెలకొల్పిన సందర్భంలో అప్పటి సుల్తానాబాద్ సిఐ రాములు ఎస్సీలను పిలిపించి సమస్య పరిష్కరించారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ స్థలం,జమ్మి చెట్టు స్థాపన స్థలం వివాదంలో కూడా ఎస్సీలు,బీసీల మధ్య ఉద్రిక్తత నెలకొంది.ఈ విషయంలో కూడా ఆ నాయకులే తమ ప్రయోజనం కోసం తాము వెనుకుండి చక్రం తిప్పితూ సంఘటనకు కారకులయ్యారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.ఈ సంఘటనలో కూడా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు కల్పించుకొని సమస్యను పరిష్కరించారు.ఇలాంటి సంఘటనే గతంలో పెద్ద రాతుపల్లిలో కూడా జరిగింది.ఈ నేపథ్యంలో పెగడపల్లి సంఘటనలో కూడా నాయకుల హస్తం ఉండవచ్చని పలువురు అనుమానిస్తున్నారు.మండలంలో వరుసగా జరుగుతున్న ఇలాంటి సంఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు లోతుగా విచారణ చేపట్టి,అమాయక ప్రజల భావోద్వేగాలతో చెలగాట మాడుతున్న బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ సంఘటనపై పెగడపల్లి దళితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ వెల్లడించారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- **జర్నలిస్టులు తీసుకున్న నిర్ణయానికి అభినందిస్తున్న...**
- **ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా జర్నలిస్టులు పని చేయాలి**
- **జర్నలిస్ట్ కుటుంబానికి ప్రమాద భీమా పోస్టల్ బాండ్**
- **అందజేసిన హుజురాబాద్ ఇంచార్జీ వొడితల ప్రణవ్..**

**హుజురాబాద్, తెలంగాణ చౌరస్తా:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ప్రజా క్షేత్రంలో పనిచేసే మీడియా మిత్రులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని హుజురాబాద్ క్లబ్ లో మీడియా సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు.దీనికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చిర్ర సుదర్శన్ కుటుంబానికి ప్రమాద భీమా పోస్టల్ బాండ్ ద్వారా వచ్చిన ఇన్సూరెన్స్ బాండ్‌ను బాధిత కుటుంబానికి ప్రణవ్ చేతుల మీదుగా అందజేశారు.రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ....కుటుంబానికి పెద్ద దిక్కులా ప్రణవ్ వ్యవహరించడం అడిగిన వెంటనే యూనియన్ లో ఉన్న సభ్యులకు ఇన్సూరెన్స్ డబ్బులు కట్టడం ద్వారా ఒక కుటుంబానికి న్యాయం జరిగిందని భావోద్వేగానికి లోనయ్యారు.అలాగే హుజురాబాద్ పట్టణంలోని వివిధ పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రణవ్ చేతుల మీదుగా సన్మానం చేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ...ఇలా అందరినీ ఒకే చోట కలవడం సంతోషంగా ఉందని విద్య,వైద్య విషయంలో ముందు ఉంటామని తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు,ప్రధాన కార్యదర్శి రవీందర్,హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు ,మహిళ అధ్యక్షురాల్లు,జర్నలిస్టులు,సీనియర్ నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాము కాటుతో వృద్ధురాలి మృతి

**కాల్వశ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో పాము కాటుతో ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.కుటుంబ సభ్యుల వివరాల మేరకు,గ్రామానికి చెందిన పూసాల వజ్రమ్మ (69) సోమవారం సాయంత్రం ఇంటి వాకిలి వద్ద పనులు చేస్తుండగా పాము కాటు వేసింది.ఆది గమనించి సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి కుమారుడు పూసాల రమణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.





# నూతనకల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ

- **ప్రజలకు అందుబాటులో పోలీస్ సేవలు అందించాలి**
- **ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి**
- **ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించాలి**
- **జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్**

**నూతనకల్ తెలంగాణ చౌరస్తా:**

జిల్లాలో జరుగుతున్న వార్షిక పోలీస్ స్టేషన్ తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ నూతనకల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది గౌరవ వందనంతో ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పరిసరాలను పరిశీలించిన ఎస్పీ సిబ్బంది యూనిఫామ్, క్రమశిక్షణ, పోలీస్ పరికరాలను తనిఖీ చేశారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని, ఏవైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్‌లో రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని ఎస్పీ పరిశీలించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారి సమస్యలను పూర్తిగా విని భరోసా కల్పించాలని సూచించారు. ఫిర్యాదులపై వెంటనే కేసులు నమోదు చేసి ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించాలని తెలిపారు. ప్రాథమిక విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజల వద్దకే వెళ్లి పోలీస్ సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి కేసులు పెండింగ్‌లో లేకుండా దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు. మండల పరిధిలో తరచుగా నేరాలకు పాల్పడే వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై పటిష్ట నిఘా ఉంచి బైండోవర్ చేయడం, షీట్లు నమోదు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన ఎస్పీ, మండల పరిధిలో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్తులను చైతన్యపరచాలని తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే బాధితుల ఇంటికే వెళ్లి అక్కడినుంచే కేసులు నమోదు చేసే విధంగా పనిచేయాలని సూచించారు.

**పాత నేరస్తులకు కౌన్సిలింగ్**

మండల పరిధిలో నమోదైన రౌడీషీటర్లు, పాత నేరస్తులకు పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో మెలగకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. రౌడీషీట్స్, సస్పెక్ట్ షీట్స్‌పై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు.